# చిన్న పరిశ్రమలు- పెద్ద కథలు

డాక్టర్ సోమరాజు సుశీల

## అరుకాషుడు

ఇంటికి చేరేటప్పటికి తొమ్మిదవుతోంది. హోలీ సెలవ ఫాక్టరీకి. నేను వచ్చేటప్పటికి గుమ్మంలో . కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్న మనిషి కాస్తా గార్డెన్లోకి వెళ్లిపోయారు. సామాన్లవీ లోపల పెట్టుకుని మంచినీళ్లు తాగుతుంటే అవుడు లోపలికొచ్చారు నన్ను పలకరించడా నికి. బొత్తిగా ఇంత చిన్న పిల్లల్లా ఎందుకు చేస్తారో!

"ఎలా జరిగింది ప్రయాణం? రైలు టైముకి చేరిందా?"

"రైలు ప్రయాణాలెలా జరుగుతాయో అలాగే జరిగింది. రైలు టైముకే చేరింది. మన కారే 20 నిమిషాలు లేటు. పార్కింగు లాట్‌లో నన్ను ముష్టాళ్లు తినేశారు. ఒక్కసారి కూడా టైముకి కారు పంపరు! నే ఆటో మాట్లాడుకుంటుంటే అప్పడొచ్చాడు."

"నేనయితే నిన్ననే చెప్పేశాను రాజుకి– ఈవేళ ఎనిమిదింటి కల్లా స్టేషనుకెళ్లాలని. కాన్ఫరెన్సెలా అయింది? ఎవరు వచ్చారు?"

"ఇనాగరేషన్‌కి ఢిల్లీ నుంచి చిదంబరంగారొచ్చారు. చాలా మంచి ముక్కలు చెప్పారు. ఇంక సెషన్స్ మామూలే."

"మీ ఎంట్రప్రెన్పుర్స్‌కి ప్రత్యేకం ఏమీ చెప్ప లేదా?"

"ఎందుకు చెప్పలే! ఒక్కొక్క సెషన్లో ముగ్గు రేసి పెద్ద స్పీకర్లూ, ఆరుగురేసి పిల్ల స్పీకర్లూ వచ్చి మమ్మల్ని వాయించేశారు. మేం ఎంత బాగా ప్లానింగ్ చేసుకోవాలో, ఎంత ధైర్యంగా ముందుకు సాగిపోవాలో, ఎంత గొప్పగా లేటెస్ట్ టెక్నాలజీలని నేర్చుకోవాలో, హైటెక్ ప్రోడక్ట్స్ చేసి ఇంటర్నేషనల్ మార్కెట్లో ఎలా పోటీ చేయాలో వగైరా వగైరాలు. అక్కడ ప్రతీవాడూ మనల్ని పని సరిగ్గా చేయమని చెప్పేవాడే! ఇక చివరికి నా కొళ్లు మండిపోయి వెలిడిక్టరీ అవుతుండగా స్టేజెక్కేసి మైకు లాక్కుని నే చెప్పాల్సినవి చెప్పేశాను."

"చేశావూ! అనుకున్నంత పనీ! దిగిపొమ్మని అరవలేదా?"

"నే రెండు నిమిషాలకన్న మైకు ముందుం డనుగా!"

ప్రతివాడూ మాకు సలహాలు చెప్తారు! అసలు మన దేశంలో ఎవరైనా వాళ్ల పని వాళ్లు సక్ర మంగా చేస్తున్నారా? బాంకులు సమయానికి సొమ్మిస్తున్నాయా? పరిపాలకులు చెప్పినవి చేస్తు న్నారా? సైంటిస్టులు మంచి టెక్నాలజీ లొండు తున్నారా? అవి మా చిన్నది చేసే కేకుల్లా వుంటాయి. మా కోసం ఇంత మంది నరకా సుర సైన్యం మెయింటెనెన్స్ ఎందుకు? మేం ఎంట్రప్రెన్యూర్స్‌మా? సంఘ విద్రోహ శక్తులమా" అని చెరిగేశాను.

"గొప్ప పని చేశావు! మధ్యలో నా కేకుల సంగతెందుకు చెప్పాలి? ఎంతైనా అత్తవనిపిం చావు. అంతమందిలో నా పరువు తీసావు!" ఇంకేముంది మా చిన్నదాని అంటే పుట్టినప్ప ట్నించి మేనకోడలు, నాలుగేళ్ల నుంచి కోడలు గారి అలక కార్యక్రమం మొదలైపోయింది.

"నా తల్లి. నువ్విక్కడే వున్నావా ఇంకా. నీ ఫ్రెండ్సెవరూ రాలేదా భూతాల్లా వేషాలేసు కొని?"

"వస్తార్లే! అప్పడు పడతాం నీ పని."

"ఇంతకీ మీ కాన్ఫరెన్స్ పేరేమిటి?" తనడి గారు.

"ఎంపవర్‌మెంట్ ఆఫ్ విమన్– 21st సెంచురీ– ఎ ప్రొడక్షన్!"

"తెలుగులో చెప్ప"

"ఇరవయ్యొకటో శతాబ్దంలో స్త్రీలకు స్వయం ప్రతిపత్తి– ఒక సమీక్ష– అనుకోండి. అయినా ఇది హైదరాబాద్‌లో జరగలేదుగా. బొంబా యిలో జరిగింది. నాకు మరి మరాఠీ రాదు"

"ఫరవా లేదులే. ఎంపవర్‌మెంటంటే ఏవిటో అనుకుని కంగారు పడ్డా– ఎకనామిక్ అని ముందుండాలేమో. నా వుద్దేశంలో మిగతా వాటిల్లో మీరు బాగానే ఎంపవర్ అయినట్లు న్నారు!"

"స్వామీ మనింట్లో కాదు మీరు చూడా ల్సింది! ఒక్కసారి బయట ప్రపంచంలోకి తొంగిచూడండి. స్త్రీలు ఎన్ని రకాలుగా అన్యాయం అవుతున్నారో!"

"అవును సుమీ. కట్నాలూ లాంఛనాలూ అడి గేది మగవాళ్లే. పెళ్లిళ్ళ పేరు చెప్పి పట్టు చీరలు నగలు మీద ఇంకోళ్ల ఖర్చుతో హోదాలు పోయేదీ మగవాళ్లే. పెళ్లయిన వాళ్లని తెలిసీ మగవాళ్లని చుట్టూ తిప్పకునేది మగవాళ్లే. అత్తమామలకి తిండి పెట్టకుండా మాడ్చేదీ మగ వాళ్ళే. మీ వాళ్లూ మా వాళ్ళూ అంటూ వేరు గీతలు గీసి హద్దు లేర్పరిచేదీ మగవాళ్లే!"

"ఇదిగో అనవసరపు విషయాల జోలికెళ్లకండి! నా కస్సలే ప్రయాణంతో తిక్కతిక్కగా వుంది."

"భోజనాలకొస్తారా? · అమ్మాయీ నువ్వు స్నానం చేసిరా!"


శృతి పెరిగినవుడల్లా మా అత్తగారు చక్రమ డ్డేయడం మా కలవాటే!

"అప్పడే భోజనాలేవిటీ? వంటనే చేసేదా న్నిగా"

"నువ్వు వాడితో వాదన తెవుల్చుకుని వచ్చి వంట చేసేటప్పటికి నాకు నీరసం రాదూ."

"కాదే! నువ్వొస్తే మళ్లీ రానీయవని ఎనిమి దింటికే బామ్మ చేసేసింది" చిన్నది రహస్యం చెప్పేసింది.

"పోనీ నువ్వు సాయం చెయ్యకపోయావా?"



"నాకేం రాదని మీటింగులో చెప్పావుగా! నాకా విషయం తెలిసి అస్సలు చేయలే"

"నిన్ను మన దేశంలోని పేద్ద సైంటిస్టులతో పోల్చానే పిచ్చి మొఖమా!"

–నాలుగు రోజులు ఇల్లొదిలి బయట తిరి గేటప్పటికి నాకు అందరిమీదా బెంగొచ్చేసింది. బొంబాయిలో కాన్ఫరెన్సని వెల్లాళ్లు హడావిడి పడి అయిదారుగురం కలసి వెళ్లాం. అక్కడ ఎరేంజ్‌మెంట్సన్నీ బ్రహ్మాండంగా చేశారు. కాని అసలెందుకు అక్కడ అంతమందిమి చేరామో ఆ పర్పస్ అయితే సర్వ్ అయినట్లుగా అని పించలేదు. ఏదో పాత ఫ్రెండ్స్ కొంతమంది కలిస్తే కొత్తవాళ్ళు కొంతమంది తెలిశారు. మైకు కనబడగానే ఆవేశ పడిపోతూ, అది చేయండి ఇది చేయండి అని అందరూ చెప్పేవాళ్లే గాని ఒకళ్లకొకళ్లకి చెప్పే దాంట్లో పొంతనుం డదు. సాధ్యాసాధ్యాలనేవి వుంటాయని వాళ్లు భావించరు. నాణ్యమయిన వస్తువులు చేసి అంతర్జాతీయ మార్కెట్లో పోటీ చెయ్యమని బోధించే పెద్దలకి అస్సలు వాళ్లు ఏం అడుగు తున్నారో తెలిస్తేగా! మరి అమెరికా, జపాన్ వాళ్ల దగ్గిర అంతమంచి టెక్నాలజీలు, అక్కర్లేనంత డబ్బు, మార్కెట్ మీద పట్టు, అన్ని సంవత్సరాల తయారీ అనుభవం వున్నప్పుడు నిన్న మొన్న కళ్లు తెరిచి ఆవలిస్తున్న మనని ఏ లీవ

రుందని పోటీ చెయ్యమంటారు? గారెలొండే వేలుతోనా?

మధ్యాహ్నం భోజనాల దగ్గిర చెప్పా! "మళ్లీ నే చెప్పలేదనకండి. సాయంత్రం ప్రోగ్రాములు పెట్టుకోకండి. తెలుసుగా మిమ్మల్ని బయటకె ళ్లనియ్యనని? హోలీ సాయంత్రం!"

"అమ్మా నువ్వు ఇంకా పాత రూల్స్ మర్చిపో. మగపిల్లల కేవిటి భయం!"

చిన్నది చెప్తోంది 'ఆడ రౌడీలుంటారని అత్త య్యకి భయం'

నే రెండ్రోజులు లేకపోయేటప్పటికి దీనికి వాగుడెక్కువయిపోయింది.

"నువ్వు లేవని ఎవ్వరూ బెంగెట్టుకోకుండా వన్నమాట"


నానా కష్టాలూ పడి పిల్లలెవర్నీ బయటికి వెళ్లకుండా ఆపగలిగాను గానీ తర్వాత వాళ్లనేం చెయ్యాలో ఎలా భరించాలో తల్చుకుంటేనే మతి పోతోంది. ఇంతలోకే అసలే కోతి, ఆపై కల్లు తాగిందన్నట్లు మా ఇంటి వెనకాల పెద్ద చప్పుడుతో ట్రాన్స్‌ఫార్మరు పేలిపోయింది. ఇంక ఇప్పట్లో కరెంటొచ్చే ఆశ కూడా లేదు. కరెంటాఫీసుకి ఫోన్ చేస్తే ఎప్పుడూ ఎంగేజే. ఇక ఒకళ్ళ తర్వాత ఒకళ్లు నెమ్మదిగా డాబా మీదకి చేరుకున్నాం. డాబా ఎక్కినప్పుడల్లా గట్టిగా నిశ్చయించుకుంటా– రోజూ డాబా ఎక్కి వాకింగ్ చేయాలని. కానీ మళ్ళీ కరెంటు పోయిన రోజునే డాబా ఎక్కేది. హోలీ చందమామ మంచి హుషారుగా వున్నాడు. వూరంతా కరెంటు పోయిందేమో అందరి డాబాలూ కళకళ్లాడుతున్నాయి. డాబా ఎక్క గానే అక్కడున్న మడత మంచం నాదనుకు నేశాను. మా అత్తగారి వడియాల కుర్చీపీట ఎప్పుడూ డాబా మీదే వుంటుంది. సరే ఈయన ఓ చోట కూచోగా ఇన్నేళ్లలో నేనే ఒక్కసారి చూడలేదు. ఎప్పుడూ తిరుగుతూనే వుంటారు. పిల్లలు అంతా పిట్టగోడ మీద వాలారు.

"అత్తయ్యా ఏవీ తోచట్లేదు. ఓ పాట పాడు!"

"అడిగేదానికి సిగ్గుందా? మీ అమ్మ ఎంతో శ్రద్ధగా తొమ్మిదేళ్లు సంగీతం నేర్పించింది. ఓ పెళ్లన్నా పాడవు– పేరంటవన్నా పాడవు. పైగా నేను పాడాల్ట."

"కాదు. ఇలాటి వాతావరణంలో బాసెం పట్టేసుకుని కృతులు పాడితే బాగుండవు. మరి నీకు బాగా గాలి పాటలు వచ్చని చెప్తావుగా! అవే ఇప్పుడు బాగుంటాయి"

"నాకిప్పుడు పాడే ఓపిక లేదు గానీ అందరం




కలిసి తలా ఒక జోకైనా, కథైనా చెప్పకుందాం"

"ఒకే కథ తలా కొంచెం చెప్దాం. చివరికెక్కడ తేల్తుందో" మా పెద్దాడన్నాడు.

"సరే! కాని నేను చివరికి చెప్తా బాబూ"

"చివరికి కథ చెప్పినా కూడా నీదే ఆఖరి మాటన్న మాట. సరే కానీ, ముందు బామ్మ"

"ఏం కథ చెప్పేదిరా? రాజుల కథా? రైతుల కథా? దెయ్యాల కథా? దేవుళ్ళ కథా?"

"అన్నీ కలిపి టి.వి. కథ చెప్పండి. మీ పని ఎంచక్కా మొదలు పెట్టటమేగా! ముగింపు చెప్పటం కష్టం గానీ మొదలు పెట్టడం ఎంతసేపు! మీకు నచ్చింది ఏదైనా సరే"

"అనగా అనగా ఒక వూళ్లో ఒక అక్క ఇద్దరు తమ్ముళ్లు వుండేవారుట"

"మరి వాళ్ల అమ్మా నాన్న?"

"అలా అడ్డం పడకూడదు. నాకు ఆలోచన సాగదు. ఈ కథ మొదలెట్టేసరికి వాళ్లు లేరు కాబట్టి లేనట్టే లెక్క. వాళ్లకేమో వాళ్ల వూళ్లో బోలెడు పొలాలూ, తోటలూ, గొడ్లూ వున్నా యిట. వాళ్ల అక్కేమో తమ్ముళ్ల కోసమని పెళ్లి చేసుకోకుండా వుండిపోయింది."

"అక్క పెళ్లి చేసుకోకపోతే తమ్ముళ్లకేవిటి లాభం?"

"మధ్యలో అడ్డొస్తే చెప్పనన్నానా! సరే అప్పడే వయిందిటా. ఆ అమ్మాయి పొలాలన్నీ కౌలు కిచ్చేసి తమ్ముళ్లనిద్దరినీ తీసుకుని చెన్నాపట్నం వెళ్లి పోయిందిట వాళ్లని చదివించేందుకు."

"మనవాళ్లు చెన్నాపట్నం వెళ్లడం ఎప్పడో మానేశారే. హైదరాబాదను. బాగుంటుంది"

"సరే హైదరాబాదొచ్చి నల్లకుంటలో కాపరం పెట్టి పిల్లల్ని ఇంటర్లో చేర్పిందట."

"అవుడు నాన్నా నువ్వూ వుండేవారక్క డేనా?"

"మేం చిక్కడపల్లిలో వుండేవాళ్లం రా! ఛ గాడిద నన్నే మార్చేశావు. ఇంక నే చెప్పను పో"

"ప్లీజ్! ఇంకొక్క రెండు ముక్కలు చెప్పవే?"

"అవటానీ! పాపం ఆ అమ్మాయి నానా కష్టాలు పడి చదివించిందిట."

"కష్టాలెందుకు పడడం! డబ్బుందన్నావుగా"

"డబ్బుంటే సరిపోతుందా? మరి వాళ్లకి కోచింగిప్పించాలా? మళ్లీ దానికోసం సీటొ చ్చేందుకు ట్యూషన్ పెట్టించాలా! రోజల్లా కాసుకునుండాలా! ఇలాటి కష్టాలన్నమాట"

"బామ్మా నన్ను చెప్పనీయవే. దీపకింటికెళ్ల చ్చంది అమ్మ."– మా పవన్ సాయంత్రం నించీ ఎటూ తిరక్కపోడం మూలాన్న అప్పడే కాళ్లు వావులు చూపిస్తున్నాయి. వాడు మొదలెట్టాడు.

"వాళ్ల అక్క అంత కష్టపడి అంత శ్రద్ధగా చదివించింది కదా! అందుకని ఇద్దరికీ ఐ.ఐ.టి మద్రాసులో కెమికల్ ఇంజనీరింగులో సీట్లొచ్చా యిట. మన అమ్మ కూడా అలా కష్టపడుంటే మనక్కూడా ఐ.ఐ.టిలో సీట్లొచ్చే వన్నమాట.

ఒకే బ్రాంచయితే పుస్తకాలు కలిసొస్తాయని ఒకే బ్రాంచిలో చేరమందిట. వీళ్లకి ప్రత్యేకంగా ఏ ఐడియాల్లేకపోవడంతో వాళ్లక్క చెప్పినట్టే విన్నారట. ఇంక తమ్ముళ్లిక్కడ లేనప్పుడు తాను మాత్రం ఇక్కడెందుకని ఆవిడ వాళ్లూరు వెళ్లి



సుబ్బరామిరెడ్డి ముందుచూపు

పోయి మళ్లీ పొలాలవీ చూసుకోవడంలో బిజీ అయిపోయింది. వీళ్లేమో బి.టెక్ అయిపోయాక అమెరికా వెళ్లి అక్కడ ఎమ్.ఎస్ పాసయి పిహెచ్‌డి చేసి పెద్ద కంపెనీల్లో పెద్ద వుద్యోగాలు చేస్తూ హాయిగా వుండిపోయారుట. ఇంక కథ కంచికి..."

"ఏందిరా? నువ్వెవడివిరా కథ కంచికి, బెనారస్‌కి పంపేదానికి? ఆ పని అంటే చేయాలే. ఇంకా నల్గురమున్నాము. నే చెప్తా అసలు కథ!" మా చిన్నాడి తోక ఆలీ మొదలెట్టాడు.


"అక్కడ వాళ్లు మాంచి జబర్దస్త్ కంపెనీలల్ల కొలువు చేస్తున్నరంటివి గదా! మస్తు రిసెర్చి చేసిన్రట. చాన పేపర్లు పేటెంట్లు చేస్కుని పైసలకి పైసలూ, ఇజ్జత్‌కిజ్జత్తూ కమాయించుకొని మంచిగున్నరట. ఇంత మధ్యలో వీళ్లిద్దరికీ మాంచి హైదరాబాద్ పోరీలతో నిక్కాలయినంట. రెండు పిల్లలు వుట్టినయ్యంట!"

"నాయినా ఆలీ నీకు తెలుగు రాకపోతే హిందీలోనో, ఇంగ్లీషులోనో అఘోరించు. కాని తెలుగుని ఇంకా ఖూనీ చెయ్యకు ఇద్దరేసి పిల్లలు వుట్టారని చెప్ప."

"అట్లనే అనుకొండాంటీ! ఒక వంద మైళ్ల దూరంలో ఎవరిళ్లల వాళ్లుంటూ ఈదేలక్కలుసుకుని మజా చేస్కునే వారంట. రెండు మూడు సంవత్సరాలకి ఇక్కడికొచ్చి వాళ్లక్కను అత్త మామలను చూసి పొయ్యేటోళ్లంట. కానీ పేర్లు లేకుంటే బాగ లేదాంటీ. వాళ్ల అన్నదమ్ముల పేర్లు రామ్ ఔర్ శ్యాం, ఆళ్ల పెళ్లాల పేర్లు సీతా ఔర్ గీతా."

"సరే నడిపించు నాయినా మన్మోహన దేశాయి నీ కథని ముందుకు!"

స్వయంకృషితో పైకి వచ్చిన అతికొద్దిమంది ఆంధ్రులలో ప్రముఖంగా చెప్పుకోదగిన టి.సుబ్బరామిరెడ్డి ఏం చేసినా తనదైన శైలిలో వెరైటీగా చేస్తారు. సినిమా గ్లామరుని ప్రక్కన పెడితే రాజకీయాలలోకి వెళ్ళిన తరువాత ఆయన ఇచ్చే పార్టీలు విషయానికొస్తే ఈ మధ్యే 150 మంది ఎం.పి.లకి కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద పార్టీ ఇచ్చారు. ఇది కాకుండా ఆ ముందురోజే హ్యూమన్ రైట్స్ కమీషన్ డైరెక్టరు జనరల్ డి.ఆర్.కార్తికేయన్, కేబినెట్ సెక్రెటరీ ప్రభాత్‌కుమార్ లాంటి 50 మంది ఢిల్లీ బ్యూరోక్రాట్‌లకి ఇచ్చిన మరో పెద్ద పార్టీ ఆయన రాజకీయ చాతుర్యానికి ఓ మచ్చుతునక మాత్రమే.




"అన్ని మంచిగుంటె ఆడోళ్ల దిమాక్‌ల లొల్లి షురు అయితది కద. ఇంక రోజు సీత, గీత పరేషాన్ చేసేటోళ్లు. ఏమున్నదిక్కడ. పైసలు బంగ్లాలు కార్లుంటే చాలా. మనమిక్కడ మంచి గున్నమని ఎవరు చూడాలె? ఎవరు మెచ్చాలె? వూరు పేరు లేనోళ్లలెక్క బతుకుతున్నం. ఒక ఇజ్జత్ లేదు, ఫలానోళ్లమని పలకరించేటోళ్లు లేరు. ఏం బతుకిది! మనం హైదరాబాద్ పోయి ఏదన్నా దందా షురు చేస్కుంటె పది మందిల తలెత్తుకు బతకొచ్చు. దీదీని కూడా పిల్చుకోవచ్చు. అంతగా మనకి చేత గాకుంటే మళ్లీ ఈడికి రావచ్చు. మన్ని కాదనేటోళ్లెవరిక్కడ? ఇట్ల వాళ్ల ఆడోళ్లు అనంగ అనంగ, వీళ్లు వినంగ వినంగ మనదేశం పోతే మంచిగనే వుండేటట్లుండేదని అనిపిచ్చుడు షురూ అయిందిట"

ఇంతలోకీ మా ఆయన ఇంటి యజమాననిపించుకున్నారు. ఎవరి పర్మిషనూ తీసుకోకుండానే తన కథ మొదలుపెట్టేశారు.

"వాళ్లిద్దరూ మంచి పేటెంట్సవీ కూడా చేశారని చెప్పుకున్నాం కదా! ఒక ప్రొడక్టుకి టెక్నాలజి రెడీగా వుంది. ఇండియా కొచ్చి మొదలు పెడితే బాగుంటుందని తోచిందిట. అది ప్రపంచం మొత్తంలో ఇద్దరో ముగ్గురో చేస్తున్నారుట. రెండు మూడు కోట్లకన్నా అవదు. అందులో చంద్రబాబు గారు రమ్మని మరీ మరీ పిలుస్తున్నారు. వెళ్దామా అని సీరియస్‌గా ఆలోచించడం మొదలుపెట్టారుట."

"ఏడ్చినట్లుంది! మనిద్దరం కథలు మొదలు పెడితే ఎప్పుడూ ఇక్కడికే వచ్చేస్తాయి. చక్కగా చల్లగా సాగేవాళ్ల సంసారంలో ఇప్పుడీ అఘాతం ఎందుకు చెప్పండి!"

"నీ టర్న్ వచ్చినపుడు నువ్వు దయ్యాలని ఇంట్రడ్యూస్ చేద్దువుగానిలే! నవ్వారాయన. అయినా ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు కథ చెప్పొచ్చని మొదలుపెట్టి నాదాకా వచ్చాక నీ రూల్సేంటి? నన్నేమయినా గుత్తకు తీసుకున్నావా?"

"కాదు అచ్చంగా తీసుకున్నాను. సరే చెప్పకోండి. ఈ కథా కార్యక్రమానికి నేనే చైర్‌పర్సన్ అని మర్చిపోకండి."

"నువ్విలాటి వాటికి చైర్ పర్సనవాల్సిందే! అపుడేమో రామ్ శ్యామ్ కలిసి ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసుకొని ఇండియా వచ్చి ప్రయత్నాలు మొదలు పెట్టారుట. ఇండియాలో దీని రామెటీరియల్ ముఖ్యమయినది తయారు చేసే కంపెనీ ఒక్కటే వుందిట. అది బరోడాలో వుందిట. వీళ్లు అక్కడికి వెళ్లి నాలుగైదు సార్లు డిస్కస్ చేసి మొత్తం రామెటీరియల్ ఇబ్బంది లేకుండా ఎగ్రీమెంటయిపోయారుట. ఆ కంపెనీ ఎమ్.డి కూడా వీళ్లలాగానే కుర్రాడు. చాలా చదువుకున్నావాడుట. పైగా పెద్ద బిజనెస్ హౌస్‌కి చెందిన వాళ్లు. వాళ్లవి కొన్ని వందల కోట్ల మీద వ్యాపారాలు. రెండు మూడు సార్లు ఇండియా అమెరికాల మధ్య ట్రిప్‌లు కొట్టి ఆర్నెల్లలో రెండు కుటుంబాలూ జూబిలీ హిల్స్‌లో కాపరాలు పెట్టాయిట. వీళ్లు ఎన్.ఆర్.ఐలు కాబట్టి పనులన్నీ అవే లెవల్లో అయిపోయాయట. వీళ్లింటికే ఆఫీసర్లొచ్చి పనులు చేసి పెట్టారట. డిన్నర్లిస్తే చాలు. రకరకాల బాంకులు రకరకాల లోన్లు ఇచ్చారుట. వీళ్లిద్దరివీ చెరో పాతిక లక్షలు, మార్జిన్ మనీగా



## సిమ్రాన్ పైత్యం

తెలుగులో అవకాశాలు తగ్గేసరికి తమిళంలో రెచ్చిపోయి చూపించేసరికి హిట్టు మీద హిట్టు కొట్టేసింది సిమ్రాన్. దాంతో ఇక తెలుగు నిర్మాతలూ, దర్శకులూ సిమ్రాన్ చుట్టూ తిరుగుతూండడంతో పైత్యం తలకెక్కి సవాలక్ష కండిషన్లు పెడుతోందట. అయినా ఆ మాత్రం చూపించగల్గే తెలుగు హీరోయిన్లు లేకనా మనవాళ్లు సిమ్రాన్ చుట్టూ తిరిగేదీ! మన బంగారం మంచిదైతే ఇక చెప్పాల్సిందేముందీ.

పెట్టి వూళ్లో పొలాలూ భూములూ తనఖా పెట్టేటప్పటికి చక్కటి యూనిట్ పటంచెర్వులో వెలిసిందిట. ముఖ్యమంత్రి గారి స్వహస్తాలతో ప్రొడక్షన్ మొదలు పెట్టించారుట."

"అన్నీ తమరేనటండీ. మరి నన్నూ చెప్పని వ్వండి"– పనిపిల్ల అడ్డం పడింది.

"నువ్వూ ఇక్కడే వున్నావా నా తల్లీ! సినిమా కథలోకి దింపేయకు"

"అవుడైతే మరీ మంచిది కదండీ. సినీమా తీసేయచ్చు. మరండీ అవుడేమో ఆరప్పగారు కూడా ఈ వూరొచ్చేశారంటండీ. ఆళ్ల కంపెనీకేమో అప్పగారి పేరు పెట్టారంటండీ. పేద్ద ఫ్యాక్టరీ వుంటాది కదండీ. రెండు గేట్లుంటాయి కదండీ. ఆ రెండు గేట్లకీ ఎదురుగా మధ్యలో గుండ్రంగా లైను తోటకూ రేస్తారు కదండీ. ఆటి మధ్యలో గడ్డిమీద ఆ అమ్మగారిది నడుం వరకూ కన్పించేలాగా ఒక తెల్లటి రాయి విగ్రహం చేయించారటండి. దాని మీదో మంటపం కట్టి రోజూ ఆ అన్నదమ్ములిద్దరూ హారతిచ్చి దణ్ణం పెట్టుకుని లోపలి కెళ్లేవారటండి"

"ఛ నోర్మూయ్! అవన్నీ చచ్చిపోతే చెయ్యాలి. నువ్వు కిందకెళ్లి ఫ్రిజ్జ్‌లో ద్రాక్ష పళ్లున్నాయి పట్రా"

"నాకు భయవండీ! నానెల్లను"

"నాపేరు తల్చుకుంటూ వెళ్లు. ఏం భయం వుండదు"

"కుంచెమీనా చెప్పనీలేదు" గొణుక్కుంటూ వెళ్లింది కిందకి.

ఇంక మావాడు మొదలుపెట్టాడు. వాడు కథ మొదలెట్టాడంటే అన్నీ కష్టాలే. అస్తమానం నాతో తిరుగుతుంటాడేమో వాడికి సమస్యలు తప్ప ఇంకేమీ కనపడవు.

"అలా మొదలైన ఫ్యాక్టరీ సంవత్సరం తిరిగే సరికి చక్కగా లైన్లో పడింది. మనకన్నా బీదా బిక్కీ దేశాల్నుంచి పెద్ద పెద్ద ఆర్డర్లు రావడం మొదలుపెట్టాయి. ప్రపంచం మొత్తం డిస్ట్రిబ్యూషన్ రైట్స్ ఒక అమెరికన్ కంపెనీ తీసుకుంది. ఇలా అంతా వూలపడవలో విహారంలా సాగుతుండగా రామెటీరియల్స్ రావడం ఆలస్యం అవడం మొదలెట్టిందిట. అనుకోవంతగా రేటు పెరిగిందిట. అయినా ఫరవాలేదు. బయట నుంచి కొనుక్కుంటే అప్పులు గిట్టుబాటవదు.




అని ఆర్డర్లకి సరిపడా మెటీరియల్ స్టాకుంచుకుంటే ఈ సమస్యలుండవని బాంకుల వాళ్ల నొప్పించి బోల్డు అప్పు చేసి ఇంక తడువుకోనక్కర్లేకుండా చాలా రామెటీరియల్ తెప్పించి స్టాకు చేసుకున్నారుట. కానీ అదేవి శాపమో మొదటి బాచ్ కలవగానే ప్రెసిపిటేట్ అయిపోవడం మొదలుపెట్టిందిట. ఎన్ని విధాలుగా మార్చి చేసినా ప్రోడక్ట్ బయటకొచ్చేది కాదట. ఒకవేళ వచ్చినా ఈల్డ్ తక్కువ కలర్ డెవలప్ అయేదిట. వీళ్లు ఖంగారు పడుతూ బరోడా పరిగెత్తారుట. మేం స్పెసిఫికేషన్ ప్రకారమే పంపాం. మీరు ప్రోసెస్ చెక్ చేసుకోండన్నారుట. తెలిసిన అన్ని లాబ్‌లకీ పరుగులు పెట్టారుట. ఎన్ని ఎనాలిసిస్‌లు చేసినా రెండుసార్లు అమెరికా వెళ్లొచ్చినా పని కాలేదుట. ఇలా చూస్తుండగానే ఇంకో ఏడాది గడిచిపోయిందిట. ఈలోగా బాంకుల వాళ్లవి, కస్టమర్స్‌వి, డిస్ట్రిబ్యూటరువి, ఆఫీసర్లవి చుట్టాలవి, అప్పులవి, భార్యలవీ అన్ని పలకరింపులు, మర్యాదల పర్వంలోంచి దెబ్బల పర్వంలోకి పడిపోయాయిట.

"ఛ! ఎంత పని చేశావురా! నాన్న చక్కగా మంచి టెక్నాలజీతో ఫ్యాక్టరీ పెట్టారని కథందిస్తే నువ్వు వాళ్లకి ఎన్ని కష్టాలు పెట్టావురా! ఎంత సినిక్‌విరా నువ్వు. ఇంక నన్నేం చెప్పమంటావు ఇంత ఛండాలంగా తయారయ్యాక. పోనీ వీళ్లు బరోడావాడి మీద కేసు పెట్టారందామనుకుంటే అంత కన్నా ట్రాజెడీ వుండదు. ఉండొక్క నిమిషం. అయినా మీ ఆవిడ ఇంకా చెప్పలేదుగా! నువ్వు చెప్పవే మళ్లీ ఛాన్సివ్వలేదంటావు!"

"నాకేం రాదుగా! నేనెందుకు చెప్పాలి? నువ్వే చెప్పుకో. నీకన్నీ వచ్చుగా! పాపం మంచివాడు కదాని ఎప్పుడూ తన్ని ఏదో ఒకటి అనడమే"

"అమ్మా తల్లీ! వాడు నీకు మొగుడు మాత్రమే. మాకేవీ కాడు. సరేనా! ఎవరికి తప్పినా నాకు తప్పదుగా. ఏదో అక్కడ మాటవరసకి అన్నానే అమ్మా, అంటే వినిపించుకోకుండా రోజంతా అలకడమే ముగ్గులేయడం లేదు."

"నువ్వే వేసుకో!"

"అలా రోజులు గడుస్తున్న కొద్దీ వ్యవహారాలు చిక్కుముళ్లు పడ్డం మొదలెట్టాయి. అన్ని పక్కల్నించి ముంచుకొచ్చేటప్పటికి ఆ అర్భకులు తట్టుకోలేకపోయేవారు. అప్పటి వరకు వాళ్లు జీవితంలో పగలే వెన్నెలా అని బతికినవాళ్లాయె. సమస్యలనేవి ఇలా వుండగలవని వాళ్లకి వూహల్లో కూడా తెలియదు మరి.



ముదురుతున్న ప్రకాష్ రాజ్

కొత్తగా సినిమా తీసే నిర్మాతలూ, చాలా కాలం నుంచి ఇండస్ట్రీలో వున్నా హిట్లు లేని నిర్మాతలూ తమ సినిమాల కోసం పెద్ద హీరోల జోలికి వెళ్ళలేరు కనుక ప్రకాష్ రాజ్ లాంటి వాళ్ళని కొద్దిగా అడ్వాన్స్ ఇచ్చి బుక్ చేసుకుంటే, తీరా సినిమా మొదలెట్టే సమయానికి డేట్లు కుదరడం లేదని ఇంకో రెండో, మూడో ఇస్తే అడ్జెస్ట్ చేయడానికి చూస్తాననీ ముదురు సమాధానాలు చెప్తున్నట్టుగా తెలిసింది.

ఎన్ని ఫోన్‌లు చేసినా, లెటర్స్ వ్రాసినా, ఫాక్స్‌లు పంపినా బరోడా వాడి దగ్గర్నించి రెస్పాన్స్ లేదు. కనీసం ఈ మిగిలిన మెటీరియల్‌ని తీసుకొని కొత్త దానితో రిప్లేస్ చేస్తారేమోనని దింపుడు కళ్లెం ఆశతో వాళ్ల ప్రొడక్షనింజనీరు శ్రీరాఘవని పంపారు. మూడురోజులు పోయాక ఒక ఫోన్ కాల్ వచ్చిందతని దగ్గర్నుంచి.

'మెటీరియల్ రీప్లేస్ చేయడం వీలవదంటున్నారండి. నిన్న సాయంత్రం ఇక్కడ కంపెనీ క్లబ్బుకెడితే వాళ్ల చీఫ్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కలిశారు. వాళ్ల ఛైర్మన్‌తో ఏదో దూరపు బంధుత్వం కూడా వున్నట్టుంది. మనం ఒప్పుకుంటే మొత్తం ఎసెట్స్ లయబిలిటీస్ టేకోవరుకి ప్రయత్నిస్తానంటున్నాడు. తనకి ఐదు లక్షలు ఇవ్వాలిట. ఈ మార్గం ఫరవాలేదనుకుంటే నేనిక్కడ ఇంకో రెండ్రోజులుండి విషయం అవగాహన చేసుకుని వస్తాను. ఏమంటారు?' విషయం కనుక్కు రమ్మని వీళ్ల సమాధానం.

పైకెంత కబుర్లు చెప్పినా ఎన్ని బీరాలు పోయినా ఆ ఫోన్ కాల్ వీళ్ళకి క్లింటను బాంక్వెటుకి ఇన్విటేషన్ పంపినంత సంతోషాన్ని కలగచేసింది. రెండు రోజుల్లో అతను మొత్తం ప్రపోజల్ డాక్యుమెంటేషన్‌తో సహా వచ్చేశాడు. వాళ్ల సి.ఎ.ఓ. కృష్ణా ఒబెరాయ్‌లో విడిది చేశారు. వీళ్ల కంపెనీ లాయరుతో రెండు రోజులు అక్కడ కూచుని అన్నీ తేల్చుకునే సరికి వీళ్లకి మిగిలిందేవిటయ్యా అంటే, వీళ్లు పెట్టిన పెట్టుబడి సగం తిరిగి ఇచ్చేటట్లు, వీళ్లు సెక్యూరిటీగా ఇచ్చిన పొలాలు వీళ్ళకే ఇచ్చేసేటట్లు అన్ని ఎగ్రిమెంట్స్ బరోడా కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేసేటట్లు, వర్కర్లనందరినీ కంటిన్యూ చేసేటట్లు వగైరా వగైరా చిన్నాచితకా డీటైల్స్‌తో సహా అన్నీ మాట్లాడుకోవడం అయిపోయింది.

ఇంక దొరికిందే అవకాశం వదులుకోకూడదు. బతుకు జీవుడా అనుకుని వెంటవెంటనే వ్యవహారాలన్నీ చక్కపెట్టుకుని, వాళ్లక్కగారికి కాయితాలిచ్చేసి వూరికి పంపేసి వెక్స్ విమానం ఎక్కేశారు సకుటుంబంగా. ఇట్లా ఆ కథ సుఖాంతం అయిందన్నమాట. కొద్దిగా డబ్బు మరి కాస్త టైము పోతే పోయాయి గాని అనుభవం వచ్చిందని సంబరపడిపోయార్త.

అత్తగారు లేచారు. 'నే పోతున్నారా కిందకి. ఇంత కష్టపడి చివర్కి అరుకాషుడి నోట్లో పడ్డారా?'

"వాడెవడు మధ్యలో"

"అదే వైకుంఠపాళిలో, వైకుంఠానికి బెత్తెడు కిందుండే పెద్ద పాము!"

"మరి వీళ్ల కంపెనీ ఏవయిందే?"

"బామ్మకర్థమయింది. మీ కవలేద్రా? ఏమవుతుందా కంపెనీ. లక్షణంగా రెండు నెలల్లో ఫుల్ ప్రొడక్షన్‌కెళ్ళింది. శ్రీరాఘవ టెక్నికల్ డైరెక్టర్‌గా చీఫ్ ఎక్జిక్యూటివ్‌గా పదవీ స్వీకారం చేశాడు పెద్ద ఫంక్షన్ పెట్టి. మళ్లీ అదే ఆఫీసర్లు, బాంకులవాళ్లు, డీలర్లు, హితులు, సన్నిహితులు హాజరై శుభాకాంక్షలు చెప్పారు. కథ కంచికి– మనం కిందకి."

ఆలీ తెల్లబోయి చూస్తున్నాడు. "పోన్లే ఆంటీ. అందరు మంచిగనే వున్నారు కదా. పాపం బరోడా వాళ్లు సమయానికి మద్దతీయబట్టి వీళ్ల తక్లీఫులన్నీ జరంతలో పోయినయ్యి. పైవాడెవుడూ ఒక కంట చూస్తూనే వుంటాడాంటీ"

"నీ బొంద. పద తినటానికి. ఈ పూటందరికీ కాండిల్‌లైట్ డిన్నర్."

# విన్నపాలు

సఖీ చకిత విలోకిత సకల విశారద నయనీ గ్లాను దించేస్తున్నానిక సఖీ మహా ఉదారక కేళీ కిటికీ తెర మూసేస్తున్నానిక సఖీ చరణ మణిత ముకుర దళిత నయనీ మేను వాల్చుతున్నానిక సఖీ ఈ బీటలు వారిన గోడలలో మర్రి మొక్కలు కళ్ళ కిటికీల్ని విప్పుతోన్నాయి ముసాఫిర్ ఖానా ఖాళీ అయిపోతూంది గావును పాత ప్రేయసిల పాప నృత్యా లాఖరయిపోతయే గావును ఇంతకీ మనమీ గర్భ కుహర కారాగార శోకాంతర గుహల్లోంచి ఆఖరి కేకయినా వేయగలమా ఏ దిక్కు మాలిన గబ్బిలమైనా వీను విందు చేయగలదా సఖీ నీనా బయటి తోరణాల్నీ తలుపుల్నీ కిటికీల్నీ మనలోని నిశీధిని తోసేద్దామా తలుపులన్నిటినీ ఈ నీనా కాళ్ళతోనే ఓ సారిగా తన్నేద్దామా కానీ కారణమేది కార్యమేది తలపులెవ్వరివి తలుపు లెవ్వారివి కిటికీ లేవి కాటుక లేవి సఖీ కన్నీళులవేవి మరల మరల మనమే మరలి వొస్తావను కొన్నాం కదా అక్షరాల అశ్రుహిమ కిరణాలలో సఖీ ఎలా నిను నా బాహువులతో నిలువుకోను కూలిపోతూన్న నా కాళ్ళతో పగలు నువ్వూ రాత్రి నేనూ పంచుకుని ఉంచుకుందామనుకొన్నాము కామా సఖీ ఆదంతా చెరి సహమే సూర్య గ్రహణ చంద్ర అదృశ్యాలలో

–'మో'